విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, డిసెంబరు 2025

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దే వద్దు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పీపీపీ) విధానంలో నిర్వహించాలన్న చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం అనంతపురం జిల్లా సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ పీపీపీ విధానం అమలైతే ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లి ఉచిత వైద్య సేవలు క్రమంగా కనుమరుగవుతాయని హెచ్చరించారు. డిపాజిట్లు, భారీ ఖర్చుల కారణంగా పేదలు, బడుగు వర్గాలు వైద్య చికిత్సకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన వైద్య కళాశాలలను ప్రైవేటు భాగస్వామ్యానికి అప్పగించడం వల్ల ప్రభుత్వ భూములు, భవనాలు, మౌలిక సదుపాయాలు దీర్ఘకాలం పాటు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. యాజమాన్య కోటాలో భారీ ఫీజులు విధించడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని విమర్శించారు. ప్రభుత్వ వైద్య, విద్యకు శాపంగా మారిన జీఓ నంబర్లు 107, 108, 590లను తక్షణం రద్దు చేయాలని సీపీఐ జగదీష్ డిమాండు చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కళాశాలలు ఉంటాయని ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించి వేల కోట్ల విలువైన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటు శక్తులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శిలు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.గోపాల్, ఎస్. శ్రీరాములు, తలారి నారాయణస్వామి, ఎ.పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, జి.సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, మేకల రమేష్, ఎం.నాగార్జున, ఈ.కుల్లాయిస్వామి, పెద్దయ్య,జి.చిరంజీవి,తాడిపత్రి సీపీఐ పట్టణ కార్యదర్శి జి.చిరంజీవి, కళ్యాణదుర్గం పట్టన కార్యదర్శి బి.ఆంజనేయులు,నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి నరేష్,బికెఎస్ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు,ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంజనేయులు, నరసింహ, వెంకట్, నాయక్, మంజు, వంశీ, చందు, నాని, అఫన్, సన్నీ, సీపీఐ నాయకులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీపీఐ జిల్లా, మండల, పట్టణ నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన్యత

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడుకూండా ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే తమ ప్రభుత్వ తొలి ప్రధాన్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆమె ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంత ప్రజలు తమ సమస్యలు విన్నవించారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతపురం రూరల్ మండలంలోని ఏ.నారాయణపురం పంచాయతీ నుంచి పాపంపేట పంచాయతీని ప్రత్యేక పంచాయతీగా చేయాలని ఎమ్మెల్యే సునీతకు స్థానికులు విజ్ఞప్తి చేశారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనం, మారెమ్మ అమ్మవారి దేవాలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, భజన మందిరం కావాలని విన్నవించారు. సనప గ్రామంలో సీసీ రోడ్లు కావాలని, మదిగుబ్బ గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, మదిగుబ్బ తండా వరకు ఉన్న బీటీ రోడ్డు చెరువులో పాడైంది అది మరమ్మతులు చేయించాలని కోరారు. తండాలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సిసి రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పంపనూరు గ్రామంలో సిసి రోడ్లు, సచివాలయంకు కాంపౌండ్ వాల్, ఆంజనేయస్వామి భజన మందిరం కోసం అర్జీలు ఇచ్చారు. భూముల మ్యుటేషన్ గురించి విజ్ఞప్తి చేయగా తహసిల్దార్ తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. హౌసింగ్, పింఛన్ల కోసం అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ స్థానికంగా ఉన్న అధికారులు ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తే అవి మా వరకు రావన్నారు. కొన్ని చోట్ల సచివాలయం స్థాయిలోనే పరిష్కారమయ్యేవి ఉన్నాయన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీ గురించి వారికి సాధ్యాసాధ్యాలపై క్షుణ్ణంగా వివరించాలన్నారు. భూముల మ్యూటేషన్లకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినా.. కొన్ని చోట్ల ఇంకా నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. మరోవైపు కార్యకర్తల సమావేశంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు ఏవైనా ఇబ్బందులు ఉంటే.. నేరుగా నన్నే కలవాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కరికి అన్యాయం జరగదని. వివిధ రూపాల్లో వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

పల్స్ పోలియో కార్యక్రమంపై సమావేశం

విశాలాంధ్ర-గుత్తి: పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణలో భాగంగా మునిసిపల్ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, మునిసిపల్ అధికారులు, శానిటేషన్ సెక్రెటరీలతో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి కార్యాచరణ సూచనలుగా ఈనెల 20న 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించి 21న ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 99 శాతం పూర్తి చేయించి మిగిలిన ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయాలని పేర్కొన్నారు. ఆదివారం సెలవు కారణంగా శనివారం అంగన్వాడీ సెంటర్లు, సచివాలయాలు, కేటాయించిన కేంద్రాలలో సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ హేమచంద్ర శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, ఆరోగ్య కేంద్రాలు డాక్టర్లు అయేషా అంజుమ్ అమర్నాథ్ రమ్య తేజ డి.పి.ఓ నరేష్, శానిటేషన్ సెక్రెటరీలు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల మరవ కొమ్మన హైవేలో తాడిపత్రినుండి అనంతపురం, అనంతపురం నుండి తాడిపత్రి వెల్లు బస్సులను మరవ కొమ్మన నిలపకుండా కొంతమంది తాడిపత్రి బస్సు డ్రైవర్లు మరవ కొమ్మన బస్ స్టాప్ లేదని, కొర్రపాడులో దించుతున్నారని, వృద్ధులు, వికలాంగులు, పిల్లలు, ప్రజలు, మహిళలు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, శింగనమలమరవ కొమ్మన ఆర్టీసీ బస్సులన్నీ ఆపాలని ప్రయాణికులు కోరుతున్నారు. మరవ కొమ్మన బస్ షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే అధికారులు బస్సు షెల్టర్ను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మరవ కొమ్మలో బస్సులను ఆపి బస్సు షెల్టర్ను ఏర్పాటు చేసి, రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆధ్యాత్మిక శోభతో ఘనంగా పడిపూజ

విశాలాంధ్ర - రాయదుర్గం : ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వెంకట రమణ బాబు నివాసంలో శనివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామి కృపకు పాత్రుల య్యారు. అయ్యప్ప స్వామి గురు స్వాములు సంప్రదాయ బద్ధంగా పూజాకార్యక్రమాలు నిర్వహిస్తూ భజనలతో భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తారు. భక్తిగీతాలు,నామస్మరణలతో వెంకటరమణ బాబు నివాసం భక్తి మయంగా మారింది. ఈ కార్యక్రమంలో సిద్ధప్ప గురు స్వాములు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామీజీలకు తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం స్వామీజీల ఆశీర్వాదాలను భక్తులు స్వీకరించి ఆధ్యాత్మిక శాంతి, శుభఫలితాలు పొందారు. ఈ కార్యక్రమం మొత్తం శాంతియుతంగా, భక్తిపరవశ వాతావరణంలో అత్యంత విజయవంతంగా ముగిసింది.

పక్కాగా సమగ్ర కుటుంబ సర్వే

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా అన్ని కుటుంబాలకు సంబంధించిన వివరాలను సేకరించనున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ పేర్కొన్నారు. బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ సచివాలయాల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా యూనిఫైడ్ కుటుంబసర్వేను పక్కగా చేపట్టాలన్నారు. ప్రతి కుటుంబంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సహకారంతో సర్వేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SATYA KUMARA SARMA GANDLURU NAGARAJA (OLD NAME), S/O NAGARAJA SARMA GANDLORI RESIDENCE OF DOOR NO. 12/517-14-A, SATYA NARAYANA PET, KASAPURAM ROAD, GUNTAKAL-515801, ANANTAPUR DISTRICT, ANDHRA PRADESH. I CHANGED MY NAME TO SATYA KUMARA SARMA GANDLURU NARASIMHA.

HENCEFORTH, I WILL BE KNOWN AS SATYA KUMARA SARMA GANDLURU NARASIMHA.

బాలికలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: బాలికలకు భరోసా ఇస్తే దేన్నైనా సాధించగలరని ప్రస్తుతం పోటీ కాలంలో బాలికలు అన్ని రంగాలలో విజయాల సాధించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.యన్ శ్రీదేవి సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య మరియు చట్టపరమైన అవగాహన పెంపును లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉరవకొండ మండల పరిధిలోనే రేణుమాకులపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికల చట్టాలు, వారికున్న అవకాశాలుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాకే. భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, ఉపాధ్యాయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి, చాముండేశ్వరి,ఆశ,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా సమన్వయకర్త , పాఠశాల బోధనా సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామంలో పోలీసుల కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర - ఎల్లనూరు : మండలంలోని వెన్నపూస పల్లి గ్రామంలో పోలీసులు ఫ్యాక్షన్ నాయకుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్య బాబు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలు ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా ప్రశాంతం జీవితం గడపాలని, మట్కా, గుట్కా, గ్యాంబ్లీగ్ వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగజేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఎస్ఐ రామకృష్ణ తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

రస్తా సమస్య పరిష్కరించిన తహసీల్దార్

విశాలాంధ్ర-శెట్టూరు: మండల పరిధిలో చింతర్ల పల్లి రెవెన్యూ గ్రామంలో పొలం సర్వేనెంబర్ 103లో కరిడిపల్లి గ్రామ రైతులు సుమారు 8 మంది ఇతర రైతుల చాలా సంవత్సరాల నుంచి రైతులు పొలాలకు వెళ్లడానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను మండల తాసిల్దార్ ఈశ్వరమ్మ దృష్టికి రైతుకి తీసుకెళ్లడంతో గురువారం గ్రామ రైతు పొలాలు పరిశీలించి రెండు వైపులా రైతులతో సమావేశం నిర్వహించి పొలాలకు వెళ్లే విధంగా అనుకూలంగా ఉండాలని సయోధ్య కుదిర్చారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మున్వర్ భాష, ఆర్ఐ, గౌతమ్ వీఆర్వో, తిప్పే స్వామి, గ్రామ సర్వేయర్ రైతులు పాల్గొన్నారు.

వేగవంతంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఓంశాంతి కాలనీ,రాఘవేంద్ర కాలనీ, చెన్నకేశవ కాలనీ,వెంగమ నాయుడు కాలనీ లలో తాడపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు గురువారం టీడీపీ నాయకుల పర్యవేక్షణలో శరవేగంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు ఈ రోడ్ల నిర్మాణం పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆయా కాలనీలలో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీనిపట్ల ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణ పనులను డీఏ ఏల్లమనాయుడు జే.ఏ.వరప్రసాద్, టీడీపీ నాయకులు వెలిగండ్ల ఆది నారాయణ, విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్, రామ చంద్ర, సుభాన్, సంద్యాల రంగస్వామి, ఉపేంద్ర, శివ, శివకోటి, బాబు పర్యవేక్షించారు.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు గురువారం టీడీపీ నాయకుడు కొత్తపల్లి తిమ్మరాజు సమక్షంలో టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన దసరిశంకర్ తోపాటు మరి కొందరు స్థానిక నాయకులు సోమనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేస్తున్నా అభివృద్ధి నచ్చి టీడీపీలో చేరమని అన్నారు. గోవిందవాడ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో తెలుగుదేశం గెలుపే లక్ష్యంగా పని చేస్తామని చేప్పారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు సుం కన్న, టీడీపీ నాయకులు ఎస్.జీ వన్నూరుస్వామి, బంగిలోకేష్, నటరాజ్ తదితరలు పాల్గొన్నారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-కణేకల్లు: అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన డీసీ నాగమద్దయ్య, ఏసీ హనుమంత రావు, ఏఈఎస్ శ్రీరామ్‌లు కనేకల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో జరుగుతున్న కార్యకలాపాలపై వారు తనిఖీలు నిర్వహించారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, అక్రమ మద్యం నివారణ చర్యలు, తనిఖీలు, గస్తీ వివరాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా అక్రమ మద్యం, గంజాయి వంటి నిషేధిత పదార్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించేలా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించండి బంగారు భవిష్యత్తు బాటలు వేయండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : ఈనెల 21 తారీకు ఆదివారం ప్రభుత్వం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తుందని పుట్టిన చిన్నారి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేసి... వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం పోలియో చుక్కల పోస్టర్లను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు అంగన్వాడి ఆశా కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేసి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాజేష్, జనసేన ఇన్చార్జ్ బాల్యం రాజేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, మండల కన్వీనర్ గొల్ల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ నమూనాలు

విశాలాంధ్ర-గుత్తి: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా గుత్తి ఎస్సై సురేష్ విచ్చేసి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్న, సైన్స్ ఉపాధ్యాయుతో కలిసి సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక నైపుణ్యాలను ప్రోత్సహిస్తే విద్యార్థి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. అనంతరం బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న, ఉపాధ్యాయులు దేశాయి నాగరాజు, శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ మండల స్థాయిలో రాణించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈనెల 20న అనంతపురంలో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొంటారని తెలిపారు. మండల వ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన సైన్స్ నమూనాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన నమూనలలో టీచర్స్ నుంచి బి.శ్రీనివాసులు, వసంత రాణి,విద్యార్థుల నమూనాలలో భార్గవి, శ్రీవత్సవ, గ్రూపులలో చక్రధర్, సంతోష్, లిఖితా,ధనుష్, తస్లిం, స్వప్నల నమూనాలు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న,చెట్నేపల్లి ప్రధానోపాధ్యాయుడు దేశాయి నాగరాజు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు బండి శ్రీనివాసులు, రాధిక,ఉపాధ్యాయులు శ్రీధర్ గౌడ్,శామ్యూల్ ప్రతాప్,ఖాజా బాషా, మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుత్తి: మునిసిపాలిటీ 20వ వార్డులలో డ్రైనేజీ, కాలువల పరిశుభ్రత, వీధి లైట్లు, నీటి సరఫరా శానిటేషన్ పనులు, గురువారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సమస్యలను తెలియజేస్తూ స్థానిక గుంతకల్లు రోడ్డు నుండి అంబేద్కర్ నగర్‌కి వెళ్లే రోడ్డు హెచ్చు, తగ్గు ఉండటం వలన వర్షాకాలంలో నీరు ఇళ్లలోనికి వస్తాయని వీధిలో ప్రధాన రోడ్ల వద్ద గల మరమ్మత్తులు, పాత శివసాగర్ హోటల్ క్రింద నుండి మురికి నీరు ప్రవహించే డ్రైనేజీ సమస్యను కమీషనర్ మునిసిపల్ అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా మాట్లాడుతూ మీ వీధిలోని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిల్ కాశీనా టిడిపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కృష్ణ గోపాల్ టిడిపి సీనియర్ నాయకులు చిన్న అంజనేయ రమేష్ బాబు, రవి లక్ష్మీనారాయణ భీమ్లింగా తిమ్మప్ప కంబగిరి, టిడిపి నాయకులు, అంబేద్కర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం ప్రతినిధికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు: అమరావతి బాపట్ల జిల్లాలో జై భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పీఠికపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా భారత రాజ్యాంగ అవగాహన వేదిక నాయకులు జింకల వేణుగోపాల్, భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి జింకల మంతకల్ రావడం జరిగింది. జై భీమ్ ఆర్మీ వినోద్ వారి మిత్ర బృందం కలసి భారత రాజ్యాంగ అవగాహన నాయకులు వేణుగోపాల్, ప్రతినిధి జింకల మంతకల్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువారం జింకల వేణుగోపాల్ మాట్లాడుతూ మన భారత దేశంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల అవగాహన కలిగి ప్రజలు తమ ఓటు విలువను తెలుసుకొని తన ఓటు ద్వారా సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే కుల రహిత, సమాజం, మత రహిత సమాజం, శ్రమ దోపిడీ లేని సమాజం, ఆర్థిక దోపిడీ లేని దేశంగా, జీరో బడ్జెట్ రాజకీయాలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి. దుర్గ అడ్వకేట్. గురజాల శ్యామ్ వెల్ఫేర్ అసోసియేషన్ సచివాలయం, నేరిగా వినోద్ అడ్వకేట్, బాకి మధు అక్షయ, బ్యాంక్ ఎంప్లాయ్ వీలగలేటి సాగర్, వెటర్నరీ డాక్టర్ మేరీ, జింకల వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ డాక్టర్ రామసుబ్బయ్య మృతికి సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ సంతాపం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ప్రముఖ డాక్టర్ రామసుబ్బయ్య మృతికి అనంతపురం మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ సంతాపం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్య రంగంలో డాక్టర్ రామసుబ్బయ్య సుదీర్ఘ కాలంపాటు పేదలకు వైద్య సేవలు అందించారని అనంతపురం, హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా చేసిన సేవలు మరువలేనివని రామకృష్ణ పేర్కొన్నారు. అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కోసం కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. తాను అనంతపురం ఎమ్మెల్యేగా వున్న సమయంలో అనంతపురం మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం నాతో పాటు కృషి చేశారని కీలకపాత్ర పోషించిన వారిలో డాక్టర్ రామసుబ్బయ్య ఒకరన్నారు. వైద్యుడే కాకుండా గొప్ప మానవతావాది అని వైద్య రంగంలో అపారమైన సేవలు అందించారని, అనంతపురం పట్టణాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా సేవలందించారన్నారు. డాక్టర్ రామసుబ్బయ్య అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - శింగనమల: మండలంలోజనవరి రెండవ వారంలో ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రం ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, కంది క్వింటా రూ.8వేలతో కొనుగోలు చేస్తామని శింగనమల మండల వ్యవసాయాధికారి అన్వేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత ఖరీఫ్ 2025లో కంది సాగు చేసి, ఈ - పంట నమోదు చేసుకున్న రైతులు మీ గ్రామ రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుత రబీ 2025-26 సీజను నందు సాగు చేసిన పంటలను ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని తెలిపారు.

అధికారుల పనితీరుపై ఆగ్రహం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: స్థానిక మండల పరిషత్ కార్యాలయ అధికారుల పనితీరు సక్రమంగా లేదని మీ పని తీరు మార్చుకున్న తర్వాతనే మీ కార్యాలయానికి వస్తానని కార్యక్రమాన్ని బహిష్కరించిన శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పంచాయతీకి పారిశుద్ధ్య పరికరాలు అందిస్తుంటే, కేవలం మన నియోజకవర్గంలో అధికారుల సమన్వయ లోపంతో నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారిందన్నారు. మీ పనితీరు మార్చుకొని ప్రజలకు మేలు చేసినప్పుడే కార్యక్రమానికి మీ కార్యాలయానికి వస్తానని ఆయన వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోడ మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి స్వామి శేఖర్, ఎంపీపీ మార్తమ్మ డిడిఓ నాగేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఐటీ విద్యార్థి

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: పీవీకెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థి దాసరి కార్తిక్ రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక విజయభేరిని మోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికల్లో ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు జట్టుకు ఎంపికయ్యాడు ఈనెల 21న ప్రకాశం జిల్లాలోని పంగలూరు గ్రామంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో అనంతపురం జిల్లా జట్టు తరఫున పాల్గొననున్నాడు. పోటీలకు ఎంపికైన విద్యార్థిని కళాశాల చైర్మన్ డా.కిషోర్ పల్లె, కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.మనోహర్ రెడ్డి, వ్యాయామాధికారి ధనుంజయ, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

సైన్స్ ఎగ్జిబిషన్లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు సాయి కృష్ణ మరియు గౌస్ మహమ్మద్ పాల్గొన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి మరియు ప్రయోగాత్మక పరిశీలనలో భాగంగా వాటిని పెంపొందించడంలో ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైన్స్ మరియు ప్రయోగశాలను పట్ల అనేక నిధులు ఖర్చు చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రవేత్తలను వెలికి తీయడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.మొదటి స్థానంలో ఎకో సాన్ టాయిలెట్ కరుట్లపల్లి పాఠశాల విద్యార్థులు,రెండవ స్థానంలో వేస్ట్ మేనేజ్మెంట్ కేజీబీవీ కూడేరు విద్యార్థులు, మూడవ స్థానంలో సస్టైనబుల్ అగ్రికల్చర్ జల్లిపల్లి పాఠశాల విద్యార్థులు, ఇండివిజువల్ కేటగిరీలో డ్రిప్ ఇరిగేషన్లో కూడేరు విద్యార్థులు గెలుపొందారు.వీరంతా 20 వతేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఇందులో ప్రత్యేకంగా మొదటి స్థానం సంపాదించిన కరుట్లపల్లి విద్యార్థినులైన ప్రణిత,భవానిలను మరియు ప్రధానోపాధ్యాయులైన ఆంజనేయులు, సైన్స్ ఉపాధ్యాయురాలు నాగరత్నను ఎమ్.ఈ.ఓ లు అభినందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, డిసెంబరు 2025

మహిళలు ఖాళీ బిందెలతో నిరసన

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని టేకులోడు పంచాయితీ గ్రామంలో గురువారం ఎస్సీ కాలనీ మహిళలు తాగునీరు కోసం కాళీ బిందెలతో సచివాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత మూడు నెలల ముందు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు గ్రామానికి విచ్చేయగా రోడ్డుపై బైఠాయించారు. విషయం అర్థం చేసుకుని త్వరలో బోరుబావి తవ్వించారు. అయితే తాగునీటి కష్టాలు తీరాయి అనుకుంటే వాటిని అలానే వదిలేసి మరల ఎస్సీ కాలనీవాసులతో సచివాలయం ముందు బయటాయించి నినాదాలు చేసేల చేశారన్నారు. వెంటనే విషయం తెలుసుకున్న ఎంపీడీవో హరికృష్ణ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో భాస్కర్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళల ఆవేదన అర్థం చేసుకొని ఎస్సీ కాలనీకి సజావుగా నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాలనీ మహిళలు వెను తిరిగారు. ఏది ఏమైనాప్పటికీ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కాలనీకి నీరు వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మారుతి, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపిరి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అడుగులు వేస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో రేమండ్స్ గ్రూప్‌కు చెందిన జె.కె. మైని కంపెనీ ప్రతినిధులతో జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భాగంగా గుడిపల్లి పారిశ్రామిక వాడ మరియు టేకులోడు పారిశ్రామిక వాడలలో ప్రెసిషన్ ఇంజనీరింగ్, గ్లోబల్ ఏరోస్పేస్ రంగాలలో ఏర్పాటు చేయబోయే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, అలాగే నైపుణ్యం కలిగిన యువతకు కల్పించబోయే ఉద్యోగ అవకాశాలపై కంపెనీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన వివిధ రకాల అనుమతులు (అప్రూవల్స్), ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు (ఇన్సెంటివ్స్), అలాగే జిల్లాలోని ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుకున్న యువతకు కల్పించబోయే ఉపాధి అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. జె.కె. మైని కంపెనీ ప్రతినిధులు 2027 జనవరి నాటికి తొలి దశలో ఉత్పత్తి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా జిల్లాలో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ ప్రియా మనోజ్, చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ రాఘవేంద్ర, స్కిల్ డెవలప్‌మెంట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తేజ్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర - కదిరి : వైద్య విద్యార్థులకు శాపంగా మారిన జీవో, 590 రద్దు చేయాలని,మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని వేమారెడ్డి కూడలిలో సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని,ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం: 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీలో మెడికల్ కళాశాలలు మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెం దుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతా లలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశా లలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ ఆపాలి వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడం ద్వారా రూ.3,700 కోట్ల అభివృద్ధి ఖర్చు, ఏటా రూ.500 కోట్ల నిర్వహణావ్యయం ఆదా అవుతుందంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవానికి ఈ విధానం దీర్ఘకాలికంగా రాష్ట్రానికి నష్టం కలిగిస్తుంది. సుమారు 60 ఏళ్లపాటు ప్రభుత్వ భూమి,వనరులు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లి, వారికి ఆదాయవన రులుగా మారతాయి. వైద్య విద్య పూర్తిగా వ్యాపారపరమవుతుంది. మేనేజ్మెంట్ కోటా ద్వారా ఇచ్చే 25శాతం సీట్లు (375) ఒక్కో సీటుకు దాదాపు రూ.50 నుండి 60లక్షల వరకు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ అధిక ఫీజు కారణంగా పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు పూర్తిగా దూరమవుతారు. ప్రైవేటు సంస్థల లాభాపేక్ష వల్ల వైద్య సేవల్లో నాణ్యత తగ్గడంతోపాటు, పేదవారికి ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారతాయి. పిపిపి విధానం కారణంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యు ఎస్ వర్గాలు సుమారు 55శాతం వైద్య విద్య సీట్లను కోల్పోవడమే కాకుండా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు రిజర్వేషన్ వర్తించేటువంటి 3,675 ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది. నాబార్డ్ నిధులను వినియోగించి నిర్మించే వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా కట్టబెట్టడంనీ ఉపసంహరిం చుకోవాలి. విద్య, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలో కొనసాగితేనే ప్రజలకు మేలు జరుగుతుంది, పేదల ఆరోగ్య సంరక్షణపట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్ సహాయ కార్యదర్శి అసన్, టౌన్ కార్యదర్శి లియాకత్ ఆలీ,అటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు నాయక్, టౌన్ సహాయ కార్యదర్శి మనోహర్, అదేప్ప, ఒడిసి మండల కార్యదర్శి, చలపతి నాయుడు, తనకల్లు మండల కార్యదర్శి రెడ్డప్ప, నల్లమాడ మండల కార్యదర్శి వెంకటరమణ, పూల,శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు చౌడప్ప, నాయకులు,వెంకటనారాయణ, రవి, రామచంద్ర, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గణేష్ కుళ్ళయప్ప శ్రీన పాల్గొన్నారు.

22న ధర్నాను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-కదిరి: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ప్రతిపాదిత బిల్లును ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనాధారమైన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీయం చేస్తూ, పథకపు పేరునే మార్చే కుట్రకు పాటు పడుతుందని అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి పథకం పేరును మార్చే ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించాలి గ్రామీణ ఉపాధి చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. పని కోరిన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం 22న నిర్వహించనున్న ధర్నాను గ్రామీణ ప్రజలంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్డింగ్ వెంక నారాయణ,ఆదినారాయణ, రాజు, కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు చౌడప్ప, రెడ్డప్ప,రవీంద్ర పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతం : పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: అంగన్వాడీ వ్యవస్థను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన 5జీ మొబైల్ ఫోన్లను ధర్మవరం పట్టణంలో అంగన్వాడీలకు ఆయన అందజేశారు. ధర్మవరం పట్టణం, ధర్మవరం రూరల్ మండలంలోని 230 మంది అంగన్వాడి కార్యకర్తలు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ఈ సెల్ ఫోన్లు అందజేస్తున్నారన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడానికి ఈ సెల్ ఫోన్లు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీపీపీ విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం : పీపీపీ విధానం రద్దు చేయాలని సీపీఐ , ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల విద్యార్థుల కు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందని పేర్కొన్నారు. వైద్య కళాశాల లను నూరు శాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఇప్పుడేమో పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాబు, శ్రీనివాసులు, సురేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బద్రి, గిరీష్, అమర్, విజయ్, వంశీ, అజయ్, యశ్వంత్, కిరణ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనపై గ్రామసభ

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని ముత్తుకూరు పంచాయతీలో, మద్దనుకుంట, కె.కె.పాళ్యం, పంచాయతీలను విభజన చేయడానికి సర్పంచ్ జగదాంబ క్రిష్టప్ప,పంచాయతీ కార్యదర్శి అమరేష్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పంచాయతీ గల ప్రజలు ఆమోదం తెలిపినట్లు పంచాయతీ కార్యదర్శి అమ రేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, మైనార్టీ నాయకుడు షబ్బీర్ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ప్రకాష్, ముత్తుకూరు, కురుబరపల్లి, మద్దనకుంట, కె.కె.పాళ్యం, ఎమ్మెస్ తాండ, ఇంటికేపల్లి, పి.ఎన్.పాళ్యం,వద్రహట్టి, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ హాకీ పోటీలకు ఎస్.విక్కి

విశాలాంధ్ర-ధర్మవరం: నవంబర్ నెల తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14 హాకీ పోటీలలో ధర్మవరం పట్టణంలోని జీవనజ్యోతి పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్.విక్కి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో జరిగే హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెడ్ మిస్టర్స్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థి డిసెంబర్ నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్య ప్రకాష్ , పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత,కరెస్పాండెంట్ సిస్టర్ రిన్సీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయని బృందం తల్లిదండ్రులు, పాఠశాల పిఈటి, తోటి విద్యార్థులు అభినందించారు.

స్వంత ఆదాయ వనరులపై శిక్షణ

విశాలాంధ్ర - గాండ్లపెంట: స్వంత ఆదాయ వనరులపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 20న గాండ్లపెంట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని సచివాలయాల కార్యదర్శులు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ సహాయకులు, డిజిటల్ సహాయకులు హాజరుకావాలని ఆయన సూచించారు.

పల్స్ పోలియోపై అవగాహన



విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజలకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో పట్టణములోని ఎల్సికేపురంలో అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 0-5 సంవత్సరాలు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, అలాగే 22వ తేదీ 23వ తేదీన గృహ సందర్శ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పరిచోట్ల వారు ర్యాలీని నిర్వహించారు. పల్స్ పోలియో వేసుకోవడం వల్ల కలుగు ప్రయోజనాలు, నష్టాలను కూడా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మండల రైతు సంఘం మాజీ అధ్యక్షులు ఎస్.విజయ భాస్కర్ చౌదరి, 70 అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులో వైద్య చికిత్సలు పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈయన మృదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తుమ్మలబైలు పంచాయతీలో గ్రామ కలుపుదలపై గ్రామస్తుల నిరాకరణ

విశాలాంధ్ర - గాండ్లపెంట: గాండ్లపెంట మండలంలోని తుమ్మలబైలు పంచాయతీలో సాదులోల్లపల్లి గ్రామాన్ని కలపాలని అధికారులు అక్కడికి చేరుకున్నారు. అయితే తుమ్మలపల్లి గ్రామస్తులు ఈ ప్రతిపాదనను నిరాకరిస్తూ తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ విషయాన్ని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 21న ధర్మవరం పట్టణంలో పల్స్ పోలియోను విజయవంతం చేయుట అందరి బాధ్యత అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోతో పాటు ఇంచార్జ్ డిప్యూటీ డిఎంహెచ్ వో డాక్టర్ చెన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబుతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ పోలియో రహిత ధర్మవరంగా అందరి సహకారంతో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 0-5 సంవత్సరాలలోపు పుట్టిన వారందరికీ కూడా ఈ చుక్కలను వేయించాలని, వారి భవిష్యత్తులో ఎటువంటి వ్యాధులు రావు అని వారు తెలిపారు. ఈనెల 21వ తేదీన ఎవరైనా పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని వారు ఎవరైనా ఉంటే సిబ్బంది డిసెంబర్ 22వ తేదీ 23వ తేదీన ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు. రెండు పోలియో చుక్కలతో పోలియోపై విజయం సాధిస్తామని తెలిపారు. కుటుంబంలోని పిల్లల కు రక్షణ కల్పించడంలో తల్లిదండ్రులు ఎవరు తప్పులు చేయరాదని తెలిపారు. పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వండి పోలియోపై విజయం సాధించుటలో దేశానికి తోడ్పడాలని వారి పిలుపునిచ్చారు.

జిబి హళ్లి గ్రామాన్ని పంచాయతీ కేంద్రంగా చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: జి.బి హళ్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీ కేంద్రంగా చేయాలని గురువారం తహసీల్దార్ షేక్షావలి,డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్‌కి ఆయా కార్యాలయంలో విడి విడిగా గ్రామ ప్రజలు వెళ్లి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.బి హళ్లి నసేపల్లి,నసేపల్లి గొల్లహట్టి కే.గొల్లహట్టి, దొమ్మరహట్టి గ్రామ ప్రజలు మాట్లాడుతూ గతంలో ఈ గ్రామాలను హూలికుంట పంచాయతీ కింద చేర్చారు.మా గ్రామాల నుండి వృద్ధులు వికలాంగులు వివిధ కార్యాలయం పనుల నిమిత్తం పంచాయితీకి వెళ్లడానికి 6 కిలోమీటర్ దూరం ఉన్నదని బస్సులు ఆటోలు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. జి.బి హళ్లిని పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నిరంతర సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని విద్యుత్ శాఖ డీఈ కృష్ణదేవ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మండల కేంద్రంలో వోల్టేజ్ సమస్యల నివారణకు రెండు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వేసవి దృష్ట్యా విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా గ్రామస్థాయిలో సిబ్బంది పర్యటించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చౌడేశ్వరీ దేవి ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. రథోత్సవానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను సక్రమంగా మార్చి ఏర్పాటు చేస్తామని విద్యుత్ అధికారులు హామీ ఇచ్చారు. చినగానిపల్లి ఫీడర్‌లో విద్యుత్ అంతరాయాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని డీఈ తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే వినియోగదారులు నేరుగా సంబంధిత లైన్‌మన్‌లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి చంద్ర నాయక్, లైన్‌మెన్లు భాస్కర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, రామాంజులు తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిబండ చెరువుకు కృష్ణాజలాలు ..

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని చెరువుకు హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణాజిల్లాలను విడుదల చేశారు ఈ సందర్భంగా గుడిబండ గ్రామ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం మండల టీడీపీ అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప,వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మద్దనకుంటప్ప టీడీపీ నాయకులు ప్రజలతో కలిసి గుడిబండ చెరువులో చేరిన కృష్ణాజిల్లాలకు జల హారతి నిర్వహించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిల చొరవతో మండలంలోని చెరువులను కృష్ణా జలాలతో నింపడానికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు.

షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణానికి చెందిన పరిగి శంకర కుమార్తె నందిని, మణి దంపతుల పెళ్లి సంబరాలను పురస్కరించుకుని గురువారం గోరంట్ల పట్టణంలో షటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో టీంల నమోదు కార్యక్రమాలు చేపట్టగా 12 టీంలు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. నమోదైన 12 టీంలలో నాలుగు గ్రూపులుగా విభజించి ప్రతి గ్రూప్ నుంచి రెండు టీములు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయన్నారు. ఎనిమిది టీముల నుంచి నాలుగు టీం లను సెమీఫైనల్ కు చివరగా రెండు టీములు ఫైనల్‌కు ఎంపిక చేపడుతుందని నిర్వాహకులు సిరాజ్, నాగరాజు, దామోదర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డిలు తెలిపారు. మొదటి రోజు పోటీ ఇలా...గురువారం ప్రారంభ టోర్నమెంట్లు భాగంగా గ్రూప్ బి నుంచి శంకర్, బయారెడ్డి, మరియు శంకర్, అంజనప్ప ల జరిగిన మ్యాచ్లో టీం 15-7 తో విజయం సాధించారు. రెండవ మ్యాచ్ గ్రూప్ ఎ నుంచి నిజాం, సరేందర్ రెడ్డి మరియు సాయి మహేష్, వేణు ల మధ్య జరిగిన మ్యాచ్లో నిజాం, నరేంద్ర రెడ్డి ల టీం 15-0తో విజయం సాధించారు.ఈ సందర్భంగా గెలుపొందిన రెండు టీం క్రీడాకారులకును పలువురు అభినందించారు.

విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మోడల్ స్కూల్‌లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు దాత లయన్స్ క్లబ్ సభ్యులు రాధాకృష్ణ చేతులమీదుగా విద్యార్థులకు మెటీరియల్స్‌ను అందజేయడం జరిగిం దని ప్రిన్సిపాల్ పద్మశ్రీ, పాఠశాల చైర్మన్ నాగేంద్ర తెలిపారు. అనంతరం వరకు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఇటువంటి స్టడీ మెటీరియల్ ఇవ్వడం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందుకు సహకరించిన టీచర్ రమేష్‌ను కూడా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ను నిర్వహించడం జరిగిందని ఎంఈఓ -1 రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో 48 విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రయోగాలను కూడా చక్కగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి ప్రతిభ ఘనపరిచిన వారు జిల్లా లెవల్ కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. జిల్లా లెవల్ కు ఎంపికైన వారిలో ఎన్. గణేష్, ఈ. భాగ్యలక్ష్మి, యు. నితీష్ కుమార్, వై. హరినాథ్, జి. చైతన్య, సీ.తను శ్రీ, ఎం. మధుచంద్ర, అలాగే ఇండిజువల్ విద్యార్థిగా ఎం.మధుచంద్ర, ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

కన్వీనర్ల ఎంపికలో విధేయతకు పట్టం

విశాలాంధ్ర- కదిరి టౌన్: టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు కదిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు నూతన మండల కన్వీనర్లను ఎంపిక చేశారు. బుధవారం స్థానిక పట్టణంలోని పీవీఆర్ కల్యాణ మండపంలో పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అధ్యక్షతన జరిగింది. పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యే విస్తృత స్థాయి చర్చల అనంతరం పార్టీకి, ఎమ్మెల్యేకి అత్యంత విధేయతగా ఉన్న వారికే పదవులు వరించాయని చర్చ జరుగుతోంది. ముఖ్యంగా నల్లచేరువు కదిరి అర్బన్ కన్వీనర్లు ఎంపికలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రెండోసారి ఎంపికయ్యారు. నాలుగు మండలాలకు కొత్తవారిని ఎంపిక చేయగా, రెండు మండలాలకు పాత వారినే కొనసాగించారు. నల్లచేరువు మండల కన్వీనరుగా ఎంపికైన పి.రాజశేఖర్ సుదీర్ఘ కాలంగా టీడీపీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. బొమ్మిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కూడా పని చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా తమ అధినేత కందికుంట ప్రసాద్ ముఖ్య అనుచర వర్గంలో ఒకరిగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తున్నారు. బలహీన వర్గాలకు చెందిన ఆయన నల్లచేరువు మండలంలో అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసే సత్తా కలిగిన వ్యక్తిగా పార్టీలో క్రియాశీలకమయ్యారు. మండలంలోని ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు కార్యకర్తల అభిప్రాయం. అలాగే కదిరి అర్బన్ కన్వీనరు దైమండు ఇర్ఫాన్ ఎంపికలో కూడా ఎమ్మెల్యే విధేయతకె ఓటు వేశారు. మైనార్టీ వర్గానికి చెందిన ఇర్ఫాన్ పార్టీకి, ముఖ్యంగా ఎమ్మెల్యేకి నమ్మకాస్తునిగా ఉన్నారు. పార్టీలో యువ రక్తం నింపాలన్న ధ్యేయంతో ఆయనకు రెండో సారి కన్వీనరు గా అవకాశం ఇచ్చారు. కదిరి పట్టణంలో మైనార్టీ ఓటు బ్యాంకు అధికం. ఆ వర్గాలకు సముచిత స్థానం ఇస్తూనే తన పట్ల విధేయతగా ఉండే వారికి ఎమ్మెల్యే అగ్రపీఠం వేసినట్లు తెలుస్తోంది. గాండ్లపెంట మండల కన్వీనరుగా ఎంపికైన గొడ్డువేలగల ప్రసాద్ కూడా బీసీ వర్గానికి చెందిన వారు. తలుపుల మండల కన్వీనరు బలిజ వర్గానికి చెందిన శంకరను, యన్.పి. కుంటకు ఏకీల వర్గానికి చెందిన శ్రీరాములు నాయుడు, తనకల్లు మండల కన్వీనరుగా రెడ్డి వర్గానికి చెందిన మల్రెడ్డి రంగారెడ్డిని ఎంపిక చేశారు. కన్వీనర్లు ఎంపికలో ఎమ్మెల్యే అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించినట్లు కార్యకర్తలు చర్చించుకొంటున్నారు.

అంగన్‌వాడీలకు 5జి ఫోన్లు పంపిణీ

విశాలాంధ్ర-బత్తలపల్లి: ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బత్తలపల్లి మండలానికి చెందిన అంగన్వాడీ వర్కర్లకు 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ చేయడంతో పాటు, మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలను అందజేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని స్వయంగా అంగన్వాడీ వర్కర్లకు 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అలాగే, ఇప్పటివరకు మినీ అంగన్వాడీ వర్కర్లుగా సేవలందిస్తున్న వారికి మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ వర్కర్లలో నూతన ఉత్సాహాన్ని నింపిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ. సరస్వతి, సూపర్వైజర్లు దేవమణి, చంద్రమ్మ, యర్రమ్మ, లలితమ్మ, బీపీసీ. ఓబులమ్మ, ప్రాజెక్ట్ లీడర్లు, సెక్టార్ లీడర్లు, మినీ సెంటర్స్ వర్కర్స్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 19, డిసెంబరు 2025

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుంతకల్లు : స్థానిక కసాపురం రోడ్డులో ఎమ్మెల్యే కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ కార్యక్రమంనీకి ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్ మండల టీడీపీ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి హాజరైనారు. ఈ సందర్భంగా గురువారం గుంతకల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి సీఎం నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడి సూపర్వైజర్ల, టీచర్లు ఎదుర్కొంటు న్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మొబైల్స్‌ను అందించారని అన్నారు. మూడు మండలాలకు 279 మొబైల్స్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ ఈశ్వరమ్మ తెలిపారు. గురువారం తహసిల్దార్ మీడియాతో మాట్లాడు తూ ప్రతి సోమవారం మండల కేంద్రం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారం ఫిర్యాదుల ప్రజలు ఏ సమస్య నైన తహశీల్దార్ కార్యాలయంకు వచ్చి పిర్యాదు చేయవచ్చును మరియు మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను ప్రజలు మండల స్థాయి లోనే పరిష్కరించుకోవాలి. మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక, సహాయ కేంద్రాన్ని శెట్టూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ గోవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: ఉపాధ్యాయుల జీతాలు పీఎఫ్ సమస్య లను పరిష్కరించాలని జెడ్పి సీఈవో శివశంకర్‌కు ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్.రమణారెడ్డి, ఎస్.రామాంజనేయులు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా ఎన్‌పి కుంట మండలం ఉపాధ్యాయుల జీతాలు మేము చేయలేమని మండల అభివృద్ధి అధికారి రాతపూర్వకంగా మండల విద్యాశాఖా ధికారికి తెలపడంతో జీతాల సమస్య ఏర్పడిందని దానిని సీఈఓ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణం స్పందించి జీతాలు సమస్య లేకుండా చూస్తామని సీఈఓ హామి ఇచ్చారు. పిఎఫ్ స్లిప్పులకు సంబంధించి 2021 మార్చి వరకు వడ్డీతో సహా అప్డేట్ చేశామని, 2024 వరకు వడ్డీ లేకుండా ఆన్ లైన్ లో అప్డేట్ చేశామన్నారు. 2024 నుండి ఇప్పటివరకు ఆరు నెలల లోపు వడ్డీతో సహా పూర్తి పిఎఫ్ స్లిప్పులను అప్డేట్ చేస్తామన్నారు. కారుణ్య నియామకాలకు సంబంధించి అటెండర్ తత్ సమాన స్థాయి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఎడల పది రోజులలోపు నియామక పత్రాలు వారికి అందించగలమని తెలిపారు. అంతర్ జిల్లా బదిలీలలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి వేరే జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు సంబంధించి పిఎఫ్ డబ్బులను వారు వెళ్లిన జిల్లాలలో నూతన ఖాతా తెరిచి మాకు పంపిన యెడల వారి ఖాతాలకు జమ చేయగలమని తెలిపారు. ఉపాధ్యాయులు పిఎఫ్ లోన్ల కోసం కార్యాలయం చుట్టూ తిరగకుండా దరఖాస్తు చేసిన వెంటనే వారికి మంజూరు చేయాలని తెలిపారు.

ఎక్సెల్ ఎడుటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో జేఎన్టీయూ ఒప్పందం

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం తోబెంగళూరుకు చెందిన ఎక్సెల్ ఎడుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో అవగాహన ఒప్పందం ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్యతో గురువారం పరిపాలన భవనంలోని సెమినార్ హాల్లో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలోఓఎస్డి ఆచార్య దేవన్న, డైరెక్టర్లు ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ దుర్గాప్రసాద్, ప్రొఫెసర్ సురేష్ బాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చెన్నారెడ్డి, పరీక్షల విభాగం డిఈ ప్రొఫెసర్ నాగప్రసాద్ నాయుడు, పులివెందుల, కలికిరి కళాశాల ప్రిన్సిపాల్‌లు, డైరెక్టర్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. అనంతరం వీసీ, రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ శిక్షణ,స్వయం ప్లస్ కోర్సుల కంటెంట్ డెవలప్‌మెంట్‌ను అందించడం, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ నైపుణ్య ప్రమాణాలను మెరుగుపరుస్తారు అన్నారు. కంపెనీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గుర్రాల, సి.హెచ్. సుభాష్ చంద్ర బోస్, మేనేజర్ ప్రాజెక్టు, ఇంటర్ షిప్ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు 5జి మొబైల్స్ పంపిణి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: అంగన్వాడీ కార్యకర్తలకు ఫైవ్ జి మొబైల్ ఫోన్స్ ను శాసనసభ్యులు సురేంద్రబాబు గురువారం అందజేశారు. ప్రజా వేదికలో ఏర్పాటు అయిన సమావేశానికి కళ్యాణదుర్గం కందురు సెక్టార్ల అంగన్వాడీలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా మొబైల్ ఫోన్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడిలకు అందించే పౌష్టికాహారాన్ని పోషకాలకు కిట్లను ప్రతి ఒక్కరికి అందజేసి ప్రభుత్వంలో భాగస్వాములు కావాలన్నారు. బాలింతలకు చిన్న పిల్లలకు అందించే ఆహారాన్ని పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఎంతైనా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ, సిడిపిఓలు ప్రసన్న లక్ష్మీ, పద్మావతి, డీకే రామాంజనేయులు, శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని బొమ్మనహాళ్ వైద్యాధికారి చల్లాశ్రీలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమంపై ఏఎన్ఎం, సీహెచ్‌వోలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 21న ఆదివారం కేంద్రాలలో పోలియో చుక్కలు వేయాలని 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి వేయాలని, పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో రెండు చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. బొమ్మనహాళ్ పీహెచ్సీ పరిధిలో మొత్తం 3048 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని కోరారు. పోలియో రహిత సమాజం దిశగా ఈ కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. నాయకులు, ప్రజలు పూర్తి సహకారం అందించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సీహెచ్ ఈశ్వరయ్య, సూపర్వైజర్ రుక్మిణీ, ఫార్మసీ అసిస్టెంట్ ఓబుల్నాయుడు తదితరలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

విశాలాంధ్ర-యాడికి : తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎం.పీ.డీ.వో. కార్యాలయం అతిథి గృహం పనులు శరవేగంగా జరుగుతున్నాయి గురువారం నిర్మాణ పనులను జే.ఏ.వరప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ చందు మహబూబాషా పాల్గొన్నారు.

11 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మండల పరిధిలోని పాపం పల్లి గ్రామంలో వైయస్ఆర్ సీపీకి పార్టీకి చెందిన 11 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరాయి. స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు తెలుగుదేశం పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి, ఎమ్మెల్యే సురేంద్రబాబు గ్రామాలలో ప్రతినిత్యం పర్యటించి ప్రజలకు చేస్తున్న మంచి పనులను, గ్రామాల అభివృద్ధిని, ఎమ్మెల్యే మాట తీరు, ప్రజలతో మమేకమై అహర్నిశలు పనిచేస్తున్న వాటికి ఆకర్షణ అయ్యామన్నారు. కొన్ని సంవత్సరాలుగా వైసిపి పార్టీ జెండా మోసి ఎనలేని కృషిచేసిన సముచిత స్థానం లేదని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఏమన్నారు. పార్టీ కోసం తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు గొల్ల నరసింహప్ప, దాసప్ప, ఈరన్న, నరసింహులు, చెంపలప్ప రామాంజనేయులు చిత్రలింగ మల్లక్క చిక్కమ్మ హరిజన బాలు ఈరన్న వారి వారి కుటుంబాలు నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, పాపం పల్లి రామాంజనేయులు, గోళ్ళ వెంకటేశులు, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, మాజీ జెడ్పిటిసి కొల్లాపూర్ అప్ప, సొసైటీ అధ్యక్షులు మల్లెపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కోసం నిరీక్షణ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలం ఉంతకల్లు గ్రామంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిగా గాడి తప్పింది. సరఫరా పేరుతో రోజుల తరబడి ప్రజలను తిప్పుకుంటూ, చివరకు సిలిండర్ దక్కని పరిస్థితి నెలకొనడంతో వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే సిలిండర్లు పెట్టుకుని గంటల కొద్దీ కూర్చోవడం ఉంతకల్లులో నిత్య దృశ్యంగా మారింది. నిర్దిష్ట తేదీలు, సమయాలు లేకుండా వాహనాలు రావడం, వచ్చినా కొద్దిమందికే సిలిండర్లు ఇచ్చి వెళ్లిపోవడం వల్ల మిగిలినవారు ఖాళీ చేతులతో తిరిగి వెళ్లాల్సి వస్తోందనీ ఆరోపించారు. రోజు కూలీ పనులు వదిలేసి వచ్చినా ఉపయోగం లేకుండా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు ఎండలో నిలబడి ఎదురుచూడాల్సి రావడం మానవీయతకే సవాల్‌గా మారిందని విమర్శిస్తున్నారు. గ్యాస్ లేని ఇళ్లలో మళ్లీ కట్టెల పొయ్యిలే ఆధారంగా మారాయి. ఇది ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రశ్నార్థకంగా నిలుస్తోంది. సంబంధిత గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లేమే ఈ అవస్థలకు కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఉంతకల్లుకు క్రమబద్ధమైన, పారదర్శక సిలిండర్లను సరఫరా వ్యవస్థ అమలు చేయకపోతే ఆందోళన కు దిగుతామని వినియోగదారులు హెచ్చరిస్తున్నారు.

ఎంపీడీవోకు సన్మానం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీలో భాగంగా పదోన్నతితో అగలి మండలం బదలిపై వెళ్లిన ఎంపీడీవో గంగాధర్‌కు, గుడిబండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి పదోన్నతిపై అగలి డిప్యూటీ ఎంపీడీవోగా రెడ్డి ప్రకాష్‌లను ఎంపీపీ రాధమ్మ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ శ్రీధర్, మండల విద్యాశాఖ అధికారి 2 రవిచంద్ర కుమార్, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, ఏపీవో జగదీష్, టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మద్దనకుంటప్ప, పాల్గొని వారు మాట్లాడుతూ ఉద్యోగులు సర్వసాధారణంగా బదిలీపై వెళుతూ వస్తూ ఉంటారు. కానీ తక్కువ కాలం మండలంలో పనిచేసి ఎక్కువగా ప్రజాదరణ పొందిన ఇద్దరు వ్యక్తులు గుడిబండ నుండి అగళి మండలానికి

బదిలీపై వెళ్లడం బాధగా ఉందని ఇలాంటి ఉద్యోగులు మన మండలానికి చాలా అరుదుగా వస్తుంటారని ప్రభుత్వం నిర్దేశించిన పనులను ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజల కు సేవలందించిన ఇరువురి సేవలను కొనియాడారు. అనంతరం వీడ్కోలు సభలో పూల శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లాయర్ శివకుమార్, తాళ్ళకెర సర్పంచ్ రంగస్వామి మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రెహమాన్, జూనియర్ అసిస్టెంట్ రఘురాం,పంచాయతీ కార్యదర్శులు అమరేష్,హరీష్,దాదా ఖాలందర్, దివాకర్, రాజేంద్ర, అజయ్,చక్రవర్తి, పరిపూర్ణాచారి,గిరీష్,చంద్రప్ప,విఆర్ఓ లు ప్రమీల శివమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్,తిరుమల గౌడ్,పవిత్ర, సతీష్, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ చేసిన ఆర్డీవో

విశాలాంధ్ర - ఎల్లనూరు : ఎల్లనూరు మండల కేంద్రంలోని సచివా లయం- 2, 85- నిట్టూరు సచివాలయాలను రెవెన్యూ డివిజనల్ అధికారి తనిఖీ చేశారు. ఈసందర్భంగా సచివాలయాలలో అధికారుల పనితీరును పరిశీలించారు. సమస్యలపై వచ్చిన వారి సమస్యలు తెలు సుకొని పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ పరిధిలోని ఆర్వోఆర్ సమస్యలను పూర్తి చేయాలని తెలిపారు. మండలంలోని 85 నిట్టూరులో ఉన్న రేషన్ షాపును తనిఖీ చేశారు.

సీసీఎల్ జీవోతో మహిళా ఉపాధ్యాయులకు ఊరట

విశాలాంధ్ర-యాడికి: మహిళా ఉపాధ్యాయినులకు సీసీఎల్ జీవోకు కృతజ్ఞతలు మహిళా ఉపాధ్యాయి నులు చైల్డ్ కేర్ లీవ్‌ను రిటైర్ అయ్యే లోగా ఎప్పుడైనా వినియోగించుకునేలా ప్రభుత్వం జీవో జారీ చేసిన నేపథ్యంలో సంబంధిత నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. యాడికి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెం.4లో పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్ర ఆధ్వర్యంలో ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, పీఆర్‌టీయూ ఏపీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినులు శైలజ కుమారి, వరలక్ష్మి, పద్మావతి, నాగలక్ష్మి తో పాటు చంద్రశేఖర్, రంగస్వామి రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-చిలమత్తూర్: మండల పరిధిలోని టేకులోడు ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎంపీడీవో హరికృష్ణ బాలాజీ ఆకస్మికముగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులతో భోజన సౌకర్యంపై ఆరా తీశారు మెనూ ప్రకారం నాణ్యమైన భోజన వసతి విద్యార్థులకు కల్పించాలని ఉపాధ్యాయులకు, తదితరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భాస్కర్, ప్రధాన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుం దని. ఎంపీడీవో నటరాజు తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ గాయత్రి అధ్యక్షతన నిర్వహించడం జరుగు తుందన్నారు. మండలంలోని పలు సమస్యల పైన చర్చించడం జరుగు తుందన్నారు. ఇందుకు సర్పంచులు ఎంపీటీసీలు మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరుకా వాలని ఆయన కోరారు.

మండల స్థాయి శాస్త్ర ప్రదర్శన

విశాలాంధ్ర - గాండ్లపెంట: గాండ్లపెంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాండ్లపెంట నందు మండల స్థాయి శాస్త్ర ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాండ్లపెంట మండలానికి చెందిన ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలల విద్యార్థులు, మార్గదర్శక ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శాస్త్ర ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో జిల్లా స్థాయికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాండ్లపెంట, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గాండ్లపెంట, ఉర్దూ పాఠశాల గాండ్లపెంట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టారుపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుమ్మలబైలు, ఆదర్శ పాఠశాల, అక్షర పాఠశాల, కేరళ మోడల్ పాఠశాల, శాంతినికేతన్ పాఠశాల, రెక్కమాను పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ రెడ్డి తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా ఎంపికైన విద్యార్థులు డిసెంబర్ ఇరవైవ తేదీన బుక్కపట్నం ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించే జిల్లా స్థాయి శాస్త్ర ప్రదర్శనలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి-1 కృష్ణ నాయక్, మండల విద్యాధికారి - 2 శ్రీనివాసులు పాల్గొనగా, జ్యూరీ సభ్యులుగా పరిమళ, ప్రసన్న లక్ష్మి, వివేకానంద రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నరేంద్ర, హసీనా భాను వ్యవహరించారు. అలాగే ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, ఓబుళ రెడ్డి, రాజారత్నం పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని మందలపల్లి శ్రీ రంగ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ రంగ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ నాగరాజు, ఆర్ఎంపి డాక్టర్ సనావుల్లా రఫిక్ భాష ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు చాలా శ్రద్ధ తీసుకోవాలని పిల్లలు చదువుతున్నారా లేదా అని గమనించాలని చదవకపోతే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంట్లో కూర్చోబెట్టుకుని కనీసం ఒక గంట సమయం కేటాయించి విద్యార్థులకు తమ పాఠశాలలో హోంవర్క్ విషయాలపై అడిగి తెలుసుకుని విద్యార్థులకు చదువుపై ప్రత్యేక అవగాహనకల్పించి ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి ఒక గంట సమయం చదువుకునే విధంగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. శ్రీరంగ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రతి సంవత్సరం మొదటి స్థానంలో ఉంటుందని తమ పాఠశాలలో విద్యాభ్యసించిన విద్యార్థులు ఇంజనీర్ డాక్టర్స్ పోలీస్ ఉపాధ్యాయ తదితర రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీరంగా బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు సనావుల్లా రఫిక్ భాష, హెడ్మాస్టర్ మంజునాథ్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలలో కదిరి పాలిటెక్నిక్ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-కదిరి టౌన్: విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలలో కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సైన్స్ విభాగం లో మొదట బహుమతి సాధించారు. తొలుత జిల్లా స్థాయిలో నవంబర్ 20 న కదిరిలో నిర్వహించారు. అప్పట్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కదిరి విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ భాగాలలో బహుమతులు సాధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కి ఖ్యాతిని తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులుకు, గురువారం రాష్ట్ర స్థాయి లో పోటీలను విజయవాడలో నిర్వహించారు. ఈ పోటీలలో కూడా కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు మొదట బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయిలో కదిరి విద్యార్థులు విజయం సాధించడంతో కళాశాల ప్రిన్సిపల్ కే రమా, విభాగాధిపతులు పి.భాస్కర్ ,సహారాబాను మహబూబ్ బాషా ఇతర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు: దళితుల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దళితులు ను చైతన్యవంతం చేసిన గొప్ప వ్యక్తిని దళిత ఐక్యవేదిక అధ్యక్షులు వై ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానికఅంబేద్కర్ నగర్ లో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు వై ఆనంద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. భారతదేశ రాజధాని ఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సుమనాక్షర్, చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్, జాతీయ అవార్డును స్వీకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కి సన్మానం చేసి శు భాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం అరుణ్, తలారి ఆనందరాజు, బబ్బులు, మహేష్, కిరణ్, వెంకటేష్, అజయ్, రాజు, శశి కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతల విరాళాలు

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండలం చింతలయ పల్లె గ్రామం వద్ద స్వయంభుగా వెలసిన లక్ష్మి కొత్త వెంకటరమణ స్వామి (కొత్త రాయుడు స్వామి) ధ్వజస్తంభం పునర్నిర్మాణానికి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టామని దీనికి స్పందనగా కీర్తిశేషులు గంగవరం ప్రభాకర్ సుధామని కుమారుడు గంగవరం రాజేష్ జ్యోతి లాలిత్య మౌనిక కుటుంబ సభ్యులు అందరూ కలిసి రూ.లక్ష 11 వేల నూట పదహ్హారు రూపాయలు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ప్రసాద్ , సురేషు ,సత్యమయ్య, సూరి, శ్రీధర్, పవన్, పాల్గొన్నారు.

విద్యార్థుల 100 రోజుల ప్రణాళికపై సమీక్ష

విశాలాంధ్ర-కణేకల్లు: పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో కనేకల్ మండలంలో సోమ వారం మండల స్థాయి అధికారులు, హైస్కూల్ హెడ్మాస్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో విజయసింహ రెడ్డి, ఎమ్మార్వో బ్రహ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత మెరుగైన పాస్ శాతం సాధించి, మండలంలో పదవ తరగతి విద్యార్థులు అందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎంఈఓ-1, ఎంఈఓ-2లు, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 100 రోజుల ప్రణాళికను కట్టుదిట్టంగా అమలు చేయాలని నిర్ణయించారు.

అహుడపై అధికారులతో సమీక్ష



విశాలాంధ్ర-అనంతపురం: నగరంలోని జాయింట్ క్యాంపు కార్యాలయంలో గురువారం అహుడపై అహుడ చైర్మన్ టి.సి.వరుణ్‌తో కలిసి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్, వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, వైస్ చైర్మన్, చైర్మన్ మాట్లాడుతూ త్వరలో పెనుగొండ, మడకశిర ఎంఐజి లేఅవుట్ లలో ఫ్లాట్ లకు విక్రయానికి వేలము నిర్వహించాలన్నారు. హిందూపురం, కోడూరు ఎంఐజి లేఅవుట్ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుంద న్నారు. అనాథరైజ్డ్ లేఔట్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు తీసుకొని మూడేళ్లలో పనులు పూర్తి చేయని యజమానులు, డెవలపర్లకు నోటీసులు ఇవ్వాలన్నారు. అనంతపురంలో స్విమ్మింగ్ పూల్, జిమ్, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు ప్రణాళికపై చర్చించారు. కొనుతూరు లేఅవుట్ లో ఫ్లాట్ల విక్రయానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు ధర్మవరం పరిధిలోని కొనుతూరు లేఅవుట్ లో ఫ్లాట్ల విక్రయానికి జాయింట్ కలెక్టర్ , వైస్ చైర్మన్ ఆదేశాలతో నగరంలోని అహుడ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్ డెస్క్ ఫ్లాట్ల కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ , వైస్ చైర్మన్, చైర్మన్ సూచించారు. అంతకుముందు అహుడా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే లో పాల్గొని వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి చైర్మన్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, డీఈ రేవంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, ఏఓ రవిచంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్ సప్లయర్,షాపు ప్రారంభం

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండల కేంద్రంలో ప్రొఫెటర్ మనమల ఆదినారాయణ, కూడేరు పోలీస్ స్టేషన్ పక్కన సప్లయర్ షాపును బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్న, మాజీ ఎంపీటీసీ సంగప్ప, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు రాజు, లక్ష్మన్న ముఖ్యఅతిథిగ పాల్గొని రిబ్బన్ కట్,చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్నతో పాటు, ఆంధ్రప్రభ విలేకరి ఎర్రి స్వామి, విశాలాంధ్ర విలేఖరి కిచారి ఎర్రి స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎర్రి నాగప్ప, రాజు, లక్ష్మన్న, కరుట్లపల్లి గోవిందు,తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని మరింత మెరుగుపరచండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను మరింత మెరుగు పరచాలని, ఇందుకు ఆసుపత్రి అధికారులు, సిబ్బంది సమన్వయంతో తమ విధులను నిర్వర్తించాలని కాయకల్ప కార్యక్రమ టీం అధికారులు స్టీఫెన్ పాల్, సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా కాయకల్ప కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని వార్డులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఓపి వార్డు, ఫార్మసీ, లేబర్ రూమ్, పోస్ట్మార్టర్ రూమ్, ఆసుపత్రి పరిసరాలు, రోగులకు అందించే భోజనపు గది, ల్యాబ్, తదితర వాటిని పరిశీలిస్తూ అక్కడక్కడ చిన్న సమస్యలు ఉన్నచోట వెనివెంటనే వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రతి వార్డులోనూ పరిశుభ్రతను మెరుగుపరిచే విధంగా ఉంటేనే అటు రోగులకు, ఇటు ఆసుపత్రికి మంచి గుర్తింపు వస్తుందని వారు తెలిపారు. ఎక్కడా ఎటువంటి ఫిర్యాదులు లేకుండా సమన్వయంతో, కలిసిమెలిసి, తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉన్న ఈ నియోజకవర్గంలో వైద్యులు, సిబ్బంది మరింత కృషి చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిదీ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెంట్ డాక్టర్. తిప్పేందర్ నాయక్, డాక్టర్ మాధవి, నర్సింగ్ సూపరిటెంట్ రమాదేవి, హెడ్ నర్సులు పూర్ణచంద్ర, గంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మానవతను చాటుకున్న స్వచ్ఛంద సేవా సంస్థ

విశాలాంధ్ర-ధర్మవరం: మానవతను మరోసారి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పూజారి లక్ష్మయ్య 55 సంవత్సరాలు ఉన్న వ్యక్తి అనుకోకుండా మృతి చెందాడు. ఈ విషయాన్ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారికి స్థానికులు తెలిపారు. దీంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్య క్షులు జగ్గా వేణుగోపాల్, డైరెక్టర్ రామకృష్ణ విజయభాస్కర్ సభ్యులు వెంకటేష్ సోమశేఖర్ రాజు ఇతరులు అంత్యక్రియ ఏర్పాట్లను స్వయ ంగా నిర్వహించారు. అంతిమయాత్రలు కూడా పాల్గొనడం జరిగింది. మృతి చెందిన వ్యక్తి రెండు సంవత్సరాల కిందట ఓ సప్లయర్స్ షాపులో పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడని తెలిపారు. ఇతనికి ఎవరూ లేకపోవడంతో అనాధగా మృతి చెందాడని తెలిపారు. మొత్తం మీద ఈ సేవా కార్యక్రమం చేపట్టినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

హిందూ సమ్మేళనంకు భారీగా తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 21న నిర్వహించే హిందూ సమ్మేళనా కార్యక్రమానికి హిందువులందరూ భారీగా తరలి రావాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పట్టణ అధ్యక్షుడు గుద్దతి రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరంలో జరుగునున్న ఈ సమ్మేళన కార్యక్రమం సమాజంలోని ఐక్యతకు హిందూ ధర్మం విలువల యొక్క పరిరక్షణకు ఆధారపడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పట్టణ కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్, కోశాధికారి వంకదారి నాగరాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప. యోగి సోమేశ్వర రెడ్డి, అన్నా లక్ష్మీనారాయణ, కిషోర్, దుశా కృష్ణలు పాల్గొన్నారు.

మానవసేవే మాధవసేవ

విశాలాంధ్ర-ధర్మవరం: మానవసేవే మాధవ సేవ అని, అన్నదానం మహాదానముతో సమానమని రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ నిర్వాహకులు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కొడుకులు లేని పితృదేవతల అకాల మరణం చెందిన వారి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు 120 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ధర్మారానికి చెందిన చేపూరు మహేష్ నేత సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పంపిణీ జరిగిందని తెలిపారు. అనంతరం దాతలకు కన్నా వెంకటేష్ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేత లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్ల దొంగతనాలపై నిఘా..!

విశాలాంధ్ర-యాడికి : తాడిపత్రి ఏ ఎస్ పి శ్రీ రోహిత్‌కుమార్ చౌదరి యాడికి సీఐ శ్రీనివాసులతో కలిసి యాడికి మండలం లోని చందన గ్రామాన్ని గురువారం సందర్శించారు. ఇటీవల రైతుల పొలాల్లో రాత్రివేళ గుర్తు తెలియని దొంగలు కరెంట్ కేబుల్ వైర్లు, మోటార్ డ్రిప్ వైర్లను కత్తిరించి దొంగతనాలకు పాల్పడుతున్న ఘటనల నేపథ్యంలో, దొంగతనం జరిగిన ప్రాంతాలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గత నెలలో ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల నివాస గృహంలో జరిగిన వెండి దొంగతనం కేసు దర్యాప్తులో భాగంగా సంబంధిత ప్రాంతాలను కూడా పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రాత్రివేళ గస్తీని మరింత పటిష్టం చేయాలని, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని రోహిత్‌కుమార్ చౌదరి అధికారులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.